
వెల్లువ
శ్రీహరి

## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిపూర్ణ చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ పరిపూర్ణ చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిశ్శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ ఆగాయతు 12 మాసములలను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారిగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.


# వెల్లువ

పడ్డారు. వెంటనే పడ్డాయి. "సన్యాసిగాడి పెయ్యి మా మంచి పెయ్యిరా" అన్నాడొకడు. "ఆ..... ఆడిమొకం" అలాటినించి ప్రతిరోజూ తండ్రితో పడవ ఎక్కేవాడు. చాలా చేపలు పెద్దవి బాగా దొరికేవి. సన్యాసికి ఇరవై ఏళ్ళొచ్చేసరికి తండ్రి పోయేడు. మరో ఏడాదికి సన్యాసి పెళ్లి చేసుకున్నాడు. ఈ నలభై ఏళ్ళూ సన్యాసి వల పడితే చాలు. వలనిండా చేపలే! సన్యాసిని చేపలు ప్రేమించేయి. వాడికోసం ఆహుతవడం వాటి కిష్టం. సన్యాసి ఈ జీవితంలో ప్రేమించినవి రెండే రెండు. ఒకటి సముద్రం. రెండూ చేపలు. అతడు వేటినీ మరింతగా ప్రేమించలేదు. తన భార్య నెప్పుడూ తను ప్రేమించలేదు. కూతురిమీద అపేక్ష ఉండేది. ఇప్పుడు సత్యవతంటే ఆదరం, దయ. అంతకు మించి ఆత్మీయత ఏమీలేదు. కాని సత్యవతికి తాతే లోకం. తాతే సర్వస్వం. ఈ గట్టు వదిలి సముద్రంలోకి పడవలో తను పోయేక, సన్యాసికి అప్పటిక్కాని తన స్వంత ఇంట్లో ఉన్నట్టుండేది కాదు. సముద్రమే తన ప్రియురాలు. చేపలే తన స్నేహితులు. తన ప్రియురాలి చెలికత్తెలు. ఒడ్డు చేరుకొన్నాక, సన్యాసికి తన మగతనం పోగొట్టుకొనేటట్టు ఉండేది. చేపల అమ్మకంలో ఎక్కువ లాభంకోసం ఆశపడేవాడుకాదు. అందుకే అందరూ సన్యాసి పడవకోసం చూసేవారు. చేపలు పట్టటం ఒక వ్యసనం సన్యాసికి. సముద్రంలోకి పోలేక పోని నాడు, చేపలు పట్టలేనినాడు మరింక బ్రతుకక్ఖర్లేదని సన్యాసి నమ్మకం.

నాయింకాగనేను—రేపు సముద్రంలో లెక్కేయ్యకపోతే నా పేరు సన్యాసిగాదు—డొట్టరుకాదు దేముడే దిగొచ్చి సెప్పినా నే యింకయినను. నాకే టయిం దిప్పుడు. దుక్కసెక్కనాగున్నాను. సముద్రం మధ్యకెక్కాతూరెళ్ళి సేపలట్టుగొచ్చేసరికి నేనుమల్లా పయిలా పచ్చినలోని సన్యాసినంటావా? నాయింకాగ నేను. ఈ రెండు నెలలూ ఎలాగున్నానో దేవుడికెరుక. కల్లో సముద్రం అగపడ్డది పాలాసార్లు. పెద్ద పెద్ద సేపలు వలలో పడ్డయి. నిన్న రాత్రి మాంచి యిస్పింత్రమైన కలొచ్చింది. సముద్రంలో కెళ్ళినాను. అంతా సీకటి సీకటిగాఉంది. పినుకులు పడుతుండాయి. ఎన్నిసార్లు వలేసినా సేపలు పడలేదు. సన్యాసి వలలో సేపలు పడక పోడమేంది? నాకొప్ప సిరాకేసింది. సేపలమీద నా బలే కోప మొచ్చింది. నా పేరే సన్యాసయితే, నామీదే మీకు దీవెన్నె, ఈ సముద్రమే నా నేస్తమయితే మీరందరూ ఈ వల్లో పడాల అన్నాను. పెద్ద బంగారం రంగుసేప కళ్ళు భైర్లు కమ్మినట్టు కొట్టుకొచ్చింది. అంతా బంగారమే—ఆ సేప నన్ను సూసి నవ్వింది. నన్ను యెంట రమ్మని సైగ సేసింది. నాను పడవ నించి గెంతిసేపెంట ఈదుకుంటూ పోనాను. సేప ఎనక్కూ సూత్తూ, నవ్వుతూ పోతుండాది. నానూ నవ్వుతూ సేపెంట పోతుండాను. ఎటు పోతుండానో యాదన్నలేదు. అప్పుడే గుంట గుడిసేట సత్యవచ్చొచ్చి కేక లేస్తూ లేపేసినాది. ఆకలే నిజమయితే రేపు మాంచి సేపలుండాలి—బంగారం వంటి పండాల—నా కొచ్చిన కలలేమిడూ అబద్ధం కావేదు.


దగ్గును పోగొట్టుకోండి


దగ్గు

త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా పోవుటకు

గ్లైకోడిన్

టెర్ప్ వసాకా

గ్లైకోడిన్ ఉత్తమమైన దగ్గునివారిణి అనుటకు 6 కారణములు:



1. వివిధ రకముల దగ్గులను నిశ్చయముగా నివారిస్తుంది.
2. మంచి ఔషధములు చేరినది. డాక్టర్ల నమ్మకమును పొందినది.
3. చిన్నా పెద్దా అందరికి నచ్చే రుచిగలది.
4. పిపార్సు చేసిన మోతాదు ఏ చెడునూ కలిగించదు.
5. 4 పొదుపైన సైజులలో లభిస్తోంది.
6. నమ్మకమైన అలెంబిక్ కంపెనీ తయారు. Alembic

30 ఏళ్లకు పైగా దగ్గుకు యింటి మందుగా వాడబడుతోంది

GTV 1282A TEL. EVEREST

తాగా చీకటి పడింది. సన్యాసి ఇసుకలో తొంగొని పడుకున్నాడు. ముఖం ఇసుకలో కూరుకొని ఆ మెత్తదనం అనుభవిస్తున్నాడు. ఎక్కడా జన సంచారం లేదు— గాలి జోరు ఎక్కువయింది. చంద్రుడుదయించి బాగా పైకొచ్చేడు— చంద్రుని చుట్టూ పెద్ద గుడికట్టింది. దూరాన అక్కడక్కడ మబ్బులు కనిపిస్తున్నాయి. సత్యవతి గొంతు వినిపిస్తోంది. "తాతా ? యాడుండావు? "తాతా ! ఓ తాతా ఓ యాడుండావురా ?" క్రమేపీ దగ్గరయింది. సత్యవతి దగ్గరి కొచ్చి తాత మీద పడి— "ఇక్కడ తొంగున్నావేలరా ? ఇంటో పక్కేసినాను. బువ్వతిని తొంగో—" "ఒసే గుంటా ! రేపు నాను సముద్రం మీది కెడతానే—" మనవరాలి జుత్తు పట్టుకొని, ముఖం దగ్గరకు లాగి బుగ్గలు ముద్దు పెట్టుకొని అన్నాడు సన్యాసి ఆనందంతో. "డాకటు రొద్దన్నాడె. నిన్నిం కెళ్లొద్దన్నాడే—" "ఆ— వల్లకో— ఆడికేం తెల్సు నా సంగతి— ఈడు సన్యాసే యెంత్రి మొగనా— నోపాలి సముద్రంలో తిరిగొచ్చేసరికి సన్యాసి కింక పట్టు పగ్గాలుండవనుకో—" "రేపు ముసురేస్తాది మూడు— గాలెట్టాగేస్తోందో— సెంద్రుడి సుట్టు వక్రమేసింది." సన్యాసి లేచేడు. ఇద్దరూ కాలిరి ఇళ్ల వేపు నడుస్తున్నారు. "ముసురు కాదు— పెళయం మొచ్చినా రేపు నే నెడతాను. నన్ను తుపాను అడ్డలాదనే పిల్లా— ఎన్ని తుపాన్లు సూసేను గాదు—" సత్యవతి మాటాడలేదు— తాత చెయ్యి పట్టుకొని నడిచింది. ఇద్దరూ పేట కొచ్చేరు— కొబ్బరిచెట్లు విరివిగా ఉన్నాయి. వాటిమధ్య పూరిళ్ళు. ఎండు చేపల వాసన ఘాటుగా తగులోంది— "రేపు పెందలకాడ నేనే— అలవాటు తప్పిందా— నిద్రపట్టిందంటె లేస్సరికి మధ్యాన్నం మయిపోద్ది."

ఒక పాక ముందాగి— "పైడయ్యా" అని కేక పేశాడు సన్యాసి— "ఓరి పైడయ్యా !" "యేం సన్యాసీ ?" అంటూ ఒక మధ్య వయస్కుడు బయట కొచ్చేడు. నువ్వు లేపెళ్లడం పేదన్నాడు గంగడు." "నాను లేపెళ్లను— పిచ్చి పలసలో రేపు సమంది— 'నీ తెడ్డు నా కియ్యి— రేపు నే నెడతాను" పైడయ్య సన్యాసిని ఎగా దిగా చూసేడు. "డాట్రరు బాబు విన్ను మరి సముద్రం మొగం సూడొద్దన్నాడే— ఆడి మాటినుకో సన్యాసీ—" సన్యాసి విరాగ్గా అన్నాడు— "పూరుకోయెహ్— ఆడికేటి తెల్సు ? పైడయ్యా ఈ సన్యాసి సంగతి నీకు తెల్దా ? ఈడికి సముద్రమే అడ్డు సెప్పదు— డాట్రరు సెప్తాడా ?" పైడయ్య సనుగుతూ, "నీ ఖష్టం" అని గుడిసెపక్కకి వెళ్ళి, పడవ తెడ్డు తెచ్చి సన్యాసికిచ్చేడు— "ఈ గాలి వాటం జూస్తే రేపు గాలి వానొచ్చేటట్టుంది", పైడయ్య అనకుండా ఉండలేక పోయేడు.

అడ్డు చెప్తున్నకొద్దీ సన్యాసి పట్టుదల, పౌరుషం ఎక్కువయేయి.

ఈళ్ళందరికీ తెగు ల ట్టు గుం ది. నాను బాగవడ్డం ఈళ్లకిష్టంలేదు నాగుంది. నాను సంతోషం గుండడం ఈళ్లకేడుపు నాగుంది. ఇ యా శ ప్ర తి దా ని కీ అ డ్డు తగులుతుండాది— ఇప్పటిదాకా గాలి బాగుంది. ఇప్పుడు గాలి మారిపోనాది. నాకు మాత్రం తెల్దా, ఇది పెద్ద తుపాను కింద మారుతదని. ఈళ్ళు నాకు సెప్పాలా ? నాకు తాగా సరికే మొగం కేటి లక్షాటి గాలి జీవని కొడతాది. పెణక తెగిరిపోయినట్టు ఉంటాది. పెందలకాడ పినుకులట్టు గుంటయి. జల్లు కొడతది. అంటుకు నాకేటి ? ఈ సన్యాసికి ఒక అడ్డా ! పెళయం మొచ్చినా, నాను పడవ మీద కూకుంటే అది తేలే ఉంటది. లేపే ఎవడేన పడవ తీస్తాడో నేడా ? యేడా నో పడవ కట్టేద్దరదా. నా నొస్తా(నా అంటే కాదంటానికేడికున్నాయి దమ్ములు.

ఇద్దరూ పాక చేరుకున్నారు. సన్యాసి, తెడ్డు ట్టిట గోడకి చేరవేసి పాకలోకి వెళ్లేడు. సత్యవతి వెంటా వచ్చింది. బుడ్డి దీపం వెలుగుతోంది. ఎర్ర కిరసనవడం వల్ల, వత్తి కొడికట్టింది. ఒక మూలని తాటాకుల చాప— దాని మీదొక చింకి బొంత. వారికొక్కైన ఒక తలగడ. సత్యవతి, సన్యాసికి ఎల్యూమినియమ్ గిన్నె నిండా గంజితో కలిపిన అన్నం పెట్టింది. చేప కాల్చి ఆకులో ఉంచింది. ఉప్పు మిరపకాయ. ఇద్దరూ ఎదురెదురుగా కూచొని ఆ గిన్నెలోంచి అన్నం తిన్నారు. సత్యవతి గిన్నెలు కడిగి మూలని పెట్టింది. "ఒలే గుంటా ! నా వింక తొంగుంటాను. ఆరికేను దీపంలో సమురోసి, ఒత్తి సరిజేసి ఉంచు—" పక్క మీద సాగొరుతూ అన్నాడు. పూరువేపు చూస్తూ అపురించి, రెండు చిటికలు వేసి "గంగమ్మ తల్లి" అని కళ్ళు మూసు కున్నాడు సన్యాసి. మరో పది నిముషాల్లో గురక పెడుతూ నిద్రపోయేడు. సత్యవతి హరికెన్ దీపం తీసి చిమ్నీ తుడిచింది. వత్తిని కిందికీ మీదికీ తిప్పి సరిజేసింది. సమురు పోసి, వెలిగించింది. సరిగా వెలిగాక దాన్నార్పింది. బుడ్డి దీపాన్ని కూడా ఆర్పి తాత పక్కలో పడుకుంది. తాతమీద చెయ్యివేసి—

గాలి ఉధృతం ఎక్కువయింది. ఆ వేగంతో తలుపు సందులగుండా వీస్తూ సైరన్‌లా శబ్దం చేస్తోంది. అర్ధరాత్రి, సత్యవతికి చలివేసింది. తాతని కౌగలించుక పడుకుంది. రాత్రల్లా కుక్కలు మొరుగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఒక స్త్రీ రోదన. నిశ్శబ్దం. సత్యవతికి నిద్రపట్టలేదు. ఏదో భయం భయంగా ఉంది. ఎవరో తలుపు తడుతున్న శబ్దం, టక్ టక్. . టక్ టక్— టక్ టక్— టక్ టక్— విని వినిపించని అడుగులసడి— భయంతో తాతని మరింత గట్టిగా పట్టుకుంది సత్యవతి. ఒక కుక్క, గొంతెత్తి, స్త్రీ రోదిస్తున్నట్టు అరిచింది కొంతసేపు— నిశ్శబ్దం— ఎవరో తాత వెనక ఉన్నట్టనిపించింది సత్యవతికి— ఆ నీడ మనిషి నల్లటి పొడుగాటి జుత్తు తాతని కప్పుతున్నట్టని పించింది. తాత దగ్గరిగా ఎవరిదో ఉశ్వాస నిశ్వా సాలు. . మినుగురు పురుగు మిణుక్కున మెరిసింది. సత్యవతి భయంతో కళ్లు మూసుకొని, తాతని కౌగిలించుకొంది. "ఓరి తాతా ! నన్నాది తెల్లవాక !" అని గట్టిగా అరిచింది.

సన్యాసికి తెలివచ్చింది. లేచి కూచొని— "యేంట యిందే తల్లి ! ఏటలా వణికి పోతన్నావు— దీపం ముట్టించు— పీడకలొచ్చుంటాది" "యావడో గదిలో కొచ్చినట్టయినాది. . ." "పూరుకో యెంత్రి మొగనా. . కలొచ్చి జడుసుగుంటివి."

దీపం వెలిగించేడు సన్యాసి. కోడి కూసింది. "పెందలయింది, పనాలెట్టు. . ఇంక లేలంపు కెళ్లాల."

సత్యవతి లేచి రాత్రి వండిన అన్నం గిన్నెలో పెట్టి, తరవాణిపేసి ఉప్పువేసి పెట్టింది. పళ్ళు తోముకుంటూ బయటకు వెళ్లేడు సన్యాసి. చిన్న జల్లు పడుతోంది. ఆకాశమంతా మేఘం నిండింది. "హోస్— దీనికేట్లే. . . మరో గంట కల్లా తెల్లారిపోద్ది." సన్యాసి ముఖం కడుక్కొని, లోపికొచ్చి అన్నం తిన్నాడు— "ఆ దీపం ముట్టించి ఉంచు— నువ్వు రాపోకు— తొంగో" "అబ్బ— నే తొంగోను. నీ యెంట రేవుకాడ కొస్తాను—" "వర్షమే గుంటా జోర మొస్తాది—" "వర్షం నాకేం సెయ్యదు— నాను రాకుండా నువ్వు రేవు కెళ్లినావా యెప్పుడన్న."



"ఏమిటోయ్! మీ ఇంట్లో పేరంటమా?..."
"అబ్బే!... పేరంటం ఏమీలేదు... రేపు శనివారం కదూ ! మా ఆవిడ ఉపవాసం వుంటుంది!"

[illegible] ఇద్దరూ కృతి కొచ్చారు. సన్యాసి, బిడ్డ భుజాన వేసుకున్నాడు. తలుపు తెరచేసింది సత్యవతి. ఇద్దరూ సముద్ర తీరంవేపు నడిచేరు. చిన్న జల్లు కొడుతోంది. గాలి వేగానికి సత్యవతి తట్టుకోలేకపోయింది. ఆమె ఒంటికి చుట్టి పెట్టుకున్న చీర విడిపోతోంది. ఒకచేతితో చీరను పట్టుకుంటూ నడుస్తోందామె. పేటలో ఒక్క జాలరి లేవలేదు. అంతా నిశ్శబ్దం.

## వెల్లువ

"యూడో వో తల మాసినోడు రాడా ?" సణిగేడు సన్యాసి. కుక్క 'భౌ'మని అరిచింది. సన్యాసిని గుర్తుపట్టడంతో తోకాడించుకుంటూ పోయింది. కోడి మరోసారి కూసింది. "బద్దకం బల్సిపోనాది ....కొడుకులికి—చిన్న దండిగా పేపల్దారికేయమో" అన్నాడు సన్యాసి. సత్యవతికి తెల్సు ఇప్పుడు తను ప్రతిదానికీ అనవల్సింది అప్పునని. ఏదన్నా అమ్మచెప్పే దుక్కానం కింద లెక్క కడతాడు తాత.

గాలి హోరు, సముద్రపుటలలు విరుగుతూ చేసే శబ్దం కలిసి మిన్నుముడుతున్నాయి. సముద్రం మంచి పోటులో ఉంది. అలలు ముందుకొచ్చి విరుగుతున్నాయి. తాటి ప్రమాణంగా లేచినడు

43 వ పేజీ చూడండి


పుష్పలత సౌందర్య రహస్యం 'లక్స్


నాచర్మసౌందర్యమునకు

దివ్యమైనది!'



సొగసైన సినీతార పుష్పలత ఇలా చెప్పుచున్నది:

'లక్స్ ఎంతో శుద్ధమైనది, ఎంతో సౌమ్యమైనది...దాని మీగడవంటి నురగ నా చర్మసౌందర్యమునకు అద్భుతమైన గుణకారి. దాని పరిమళం ఆకర్షణీయం. నా సౌందర్య సాధనలలో ఎప్పుడూ లక్స్‌కు ప్రథమ స్థానాన్నిస్తున్నాను. మీరు కూడా ఎందుకు అట్లు చేయగూడదు?




లక్స్ టాయిలెట్ సబ్బు ● సినీమాతారలకు సౌందర్యము నిచ్చే సబ్బు

తెలుపులోను, నాలుగు వానవెల్లి రంగులలోను వున్నది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

[illegible]

# వెల్లువ

18 వ పేజీ తరువాయి

ఉన్నాయ్. ఎక్కడో గుట్టల్లోన విరిగిన అలల్లోక్కా ఆలి సమూహాపు శబ్దం ఇక్కడికి వినవస్తోంది. ముంటు సత్యవతి వెనక సన్యాసి నడుస్తున్నారు.

రేవు చేరుకునేసరికి మసక మసగ్గా వెలుగొస్తోంది. వానజల్లు ఎక్కువయింది. ఒడ్డున ఉన్న పడవ చెక్కలు చచ్చిపడి ఉన్న తిమింగలాల్లా ఉన్నాయి. రేవు దగ్గర మరెవ్వరూ లేరు. "దొంగ ఎధవలు ఒక్క నా యాళ రానేదు—" సన్యాసి, కసిగా తిట్టేడు.

ఇద్దరూ, పడవల్ని తప్పించుకుంటూ ముందకి సాగిపోయేరు.

ఈ ఏళ మరి నేనెల్లడం గాదేంటి కొంపదీసి— నాను ఎప్పుడు సముద్రంలో కెళ్లాలనుకున్నా ఎళ్లి తిరినాను. నా పడ వుండేది. మనుసులుండేవారు. ఈ యేలేటవుద్ది సెప్మా— ఈ తుపాను నా పనికి అడ్డు తగులుద్ది గావాల. పడవనేకపోడమొచ్చింది సిక్కు. ఎవడి పడవా యొళ్లదేమో. సముద్రంకి నామీద పేమనేదా— ఆ గంగమ్మ తల్లికి కరుణ నేదా ?

మరికొంత దూరం పోయేసరికి, దూరంగా నీడల్లా, మూడు మానవాకారాలు కదులుతున్నట్టని పించింది. సన్యాసి సంతోషం పట్టలేక ఒక పొలికేక పెట్టేడు. "సెంద్రులూ ! నువ్వట్రా"! ఆ నీడల వించి జవాబులేదు. "ఒరే సెంద్రులూ ! నిన్నే నేస్—" జవాబులేదు— సన్యాసి వేగంగా అడుగులు వేసుకుంటూ ఆ ముగ్గుర్నీ సమీపించేడు వాళ్లు ముగ్గురు జాలర్లు— దగ్గరికి వెళ్లి దీపపు వెలుగులో వాళ్లని చూసేడు. తెల్సిన ముఖాల్లానే ఉన్నాయి. "సముద్రం మీదకేనా ?" సన్యాసి ఆత్రంగా అడిగేడు— వాళ్లు మాట్లాడలేదు. అవును తలమాత్రం వూపేరు. "నానూ మీతో ఒస్తాను"— సన్యాసన్నాడు— సరేనన్నట్టు ముగ్గురు తలలూచారు. సన్యాసికి ఏనుగంతబలం వచ్చింది. బంగారంచేప జ్ఞాపకమొచ్చింది. ఇయాళ పట్టింది బంగారమవుద్ది.

నలుగురూ కల్సి పడవ రెండు చెక్కల్నీ తెచ్చి అలలకి తగిలేటట్టు ఉంచేరు. వాటిని ఒకటిగా చేర్చి, చేకుతాడుతో బిగించి కట్టారు. పని పూర్తయింది. వలని పడవలో వేసారు.

"నువ్వింటికిపోయి తొంగోయేగుంటా ! ఈ వానలో నిలబడబాక—జొరమొస్తాది." పడవని సముద్రంలోకి తొయ్యబోతూ సన్యాసన్నాడు

"అట్టే దూరమెల్లకు— యోగం తిరగొచ్చి" సత్యవతి అంది.

పెద్ద కెరటం విరిగింది— కెరటం వెనక్కి పడవ, అలలమించి లేచిపడుతూ, వెనక్కొస్తోంది కాని, ముందుకు పోవడములేదు— చేతులు మరలా తిప్పుతూ, తెడ్లతో నీటిని తోస్తూ పడవని పోనిచ్చేందుకు నలుగురూ ప్రయత్నిస్తున్నారు. సముద్రం పోనివ్వనంటోంది. గాలి పోనివ్వనంటోంది— రెండూ వద్దంటున్నాయి.

"నాకాడే నీ సరసాలు? నీ సంగతంతా నాకు బాగా ఎరికలే. రెండ్నెల్లయిపోయినాది— సన్యాసి నేకపోయేడు — నీకు పొగరెక్కువయిందే... — ఈడ్నీ అడ్నీ మరిగినావు— ఆళ్లంతా నీకు గులాములయ్యాన్ సన్నాసొచ్చినాడే దొంగ నంజా— నా దగ్గర తీసిపెట్టేలే నీ యేసాలు."

పెద్ద కెరటం విరిగింది.

అహ్హా ! పొగరు ! తగ్గు తగ్గూ— నాకాడియేసాలేం దొబ్బవ్— సూడూ ! రెండు నెల్లై పోనాదే— నిన్ను సూడనేకపోనానని, దినదినం పేణం కొట్టుక పోనాదనుకో ! ఈ సన్నాసిగాడిమీద ఎందుకే కోపం ? నువ్వు నా పేణానివే— నువ్వునేకపోతే నాను బతకనేనే— ఆ సంగతి నీ కెరికే. నీ సన్నాసొచ్చేడే నీ సన్నాసి......అప్పుడే మరిసిపోనావా ?

పడవ అలలని దాటింది.....తెరచాప ఎత్తేరు. గాలివాలుకి పట్టేరు. పడవ రివ్వుమని ముందుకి పోతోంది.

- మా యమ్మే ! నా తల్లే ! నా బంగారు బొమ్మే !

పడవ దూరమైంది. ఆ జల్లుతో, వానలో మరి కనిపించలేదు. సత్యవతి ఇంటిముఖంపట్టింది.

సూర్యుడు పడమటి దిశ వాలగానే, గొడుగు వేసుకుని సత్యవతి రేవుకు వచ్చింది. సముద్రంకేసి చూస్తూ నిల్చుంది.

వర్షం పడుతూనే ఉంది. అలలు కబంధుడి హస్తాల్లా, తీరాన్నంతా ఆక్రమించుకుందుకి ముందుకి ఎగసి వస్తున్నాయి— సముద్రం, ఆకాశం, కల్సిపోయేయి. క్రమేపీ వెలుగు పోయింది. చీకటి పడింది. సత్యవతి కూచోనే ఉంది.

నలుగురు జాలర్లు అలా ఒచ్చేరు. అందులో పైడయ్య ఒకడు. పైడయ్య అన్నాడు. "పాకకి పద— ఎంతకని కాసుక్కూకుంటావ్ ? ఆళ్లే ఒస్తార్లే !"

సత్యవతి ఉలకలేదు— పలకలేదు.

"మనూర్నించి యాడూ ఈయాళ పోనేదే ? ఆ ముగ్గురూ యూరు గందా ?" ఒకడు ప్రశ్నించాడు. దానికి జవాబులేదు.

ఆ నలుగురూ, ఆమెని ఇంటిముఖం పట్టించే దానికి ప్రయత్నించారు. లాభంలేక, వాళ్లే ఇంటిముఖంపట్టేరు.

అర్ధరాత్రయింది. తెల్లవారింది. సత్యవతి అలానే కూర్చుంది.

పేటనించి అందరూ వచ్చేరు. సముదాయించేరే. అన్నం తినమన్నారు. ఇంటికి రమ్మన్నారు. సత్యవతి అలానే కూచుంది సముద్రం కేసి చూస్తూ.

మధ్యాహ్నమయింది— సాయంత్రమయింది— రాత్రయింది— తెల్లవారింది. వర్షం కుండపోతగా పడుతూనే ఉంది. అలలు విలయతాండవం చేస్తూనే ఉన్నాయి. చరాచర ప్రపంచాన్ని కబళించేటంత ఆకలితో గాలి వీస్తూనే ఉంది. సత్యవతి అలా కూచోనే ఉంది. ఆమె నిరీక్షణకి అంతులేదు. ★

# హృదయ కుసుమాలు

23 వ పేజీ తరువాయి

కరవూ, కడుపు తీపీ లేకపోతే కడుపున కన్న వాళ్లంతా ఏమై పోతారు. పెరిగి పెద్దదాన్నయి పందొమ్మిదేళ్ల పై బడ్డా, అమ్మ వాత్సల్యంతో, ఆదరణతో, ప్రేమతో, కన్నతల్లి కరుణారసమయమైన చల్లని చూపులతో, ఆనందాన్ని తృప్తిని అనుభవిస్తుంటే, బాబు, అక్కయ్య కొడుకు కన్న తల్లిని దూరం చేసుకున్నాడు. వాడికి పెద్దయాక నయినా కన్న తల్లి ప్రేమ ఏం తెలుస్తుంది. ఎట్లా తెలుస్తుంది. మా అమ్మ ఇట్లా ఉండేదని అక్కయ్య ఫోటో చూపించి బావ చెప్పినా వాడికా మాతృప్రేమానుభూతులు ఎట్లా తెలుస్తయ్యి. బావ పెళ్లి చేసుకోకుండానే జీవితం గడుపుతారా ? ఒకవేళ చేసుకుంటే_ఎవర్ని పెళ్లి చేసుకుంటారు. ఆ పరాయింటి పిల్ల ఈ పసివాడ్ని ఆదరణగా చూస్తుందా ? వాడి గతి ? సుభద్ర రాసినట్లు, కని పెంచి, మాతృప్రేమ తెల్సిన ఆ పసివాడి నాయనమ్మే వాడికి వీళ్లు వియ్యలేక, పాలు పట్టలేక వాడి పోషణ చెయ్యలేక విసుక్కుంటే, ఆ వచ్చిన సొరు గింటి పిల్ల వాడిపోషణ చేస్తుందా ? ఏమిటో ? నా ఆలోచనలు నాకే అర్థం కాలేదు. కడుపులో ఎక్కడో ఒక మూల అర్థం కాని అనుభూతి కలిగింది. ఆ పసివాడి పోషణ భారం నేను వహిస్తే ? ఎట్లా ? వాడిక్కడికి తీసుకు రావాలా ? బావ వప్పుకుంటారా ? నా ఆలోచనలు నాకే అంతు పట్ట లేదు.

"బావకు ఉత్తరం రాయు రాదుటే సీతా" అన్నది అమ్మ. అప్పటికి గాని మళ్లీ నేను తేరుకోలేదు.

"బావకు మనం ఉత్తరం రాయటమెందుకమ్మా"

"పసి వాడ్ని చూడాలని ఉందే"

"చెట్టంత కూతురు పోయిన దుఃఖాన్ని దిగమింగి ఆ పసి వాడ్ని చూట్టానికి వెళతావా అమ్మా. కన్న తండ్రికి వాడి బాధ్యత లేదూ."

"మగవాడు అతనేం చేస్తాడు సీతా. ఆవిడేమో పెద్దది. ఏమిటో తల్చుకుంటే గుండె చెరువై పోతున్నదే."

"పోనీ వోసారి వెళ్లి చూసి రారాదూ."

అమ్మ కళ్లు తుడ్చుకుంది. ఆవిడ అంతరాంతర కల్లోలం ఆమె ముఖంలో ప్రస్ఫుటంగా కనుపించింది.

చెట్టుకు కాయలు బరువు కాదన్నట్లు పది మంది పిల్లల తల్లయినా అందులో ఒకరు పోయినా కడుపు దుఃఖం ఉంటుంది. మగపిల్లలంటూ లేక ఉన్న ఇద్దరాడ పిల్లల్లోనూ, కాపురం చేసే కూతురు పోయిందంటే ఇక ఆ తల్లి క్షోభ ఏమని చెప్పాలి.

"నేనే ముఖం పెట్టుకుని వెళతానే సీతా. పోనీ ఎదిగిన పిల్లలయినా ఉండి, నాకు మాలిమి అయిన వాళ్లయినా ఉంటే పోనీ పోరి వెళ్లి పిల్లల్ని చూసి రావచ్చు. ఆ పసివాడ్ని చూసి రావటానికి ఏ ముఖం పెట్టుకు వెళ్లను. అయినా వాళ్లు రమ్మనంది మనం వెళితే ఏం బావుంటుంది." అన్నది అమ్మ.

ఆ మాట నిజమే. నేనేం సమాధానం చెప్పలేదు. అమ్మ నావైపు చూస్తూ కూర్చుంది. ఏదో చెప్పాలను కుంటున్నది గాని చెప్పలేక పోతుంది.

"అక్కయ్య చావుతో బావ పూర్తిగా మారి పోయాడు. కదూ." అన్నది అమ్మ.

"ఎటువంటి వాడయినా ఆ పరిస్థితులు అలాంటి వాతావరణాన్నే కల్పిస్తయ్యి. మన మనిషంటూ లేనప్పుడు ఆయన ఎట్లా ఉంటే మనకు